ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ]
Total No. of Questions : 26 ]

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
[ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 242-L (NS)**

**Code No. : 242-L (NS)**

# ಶಿಕ್ಷಣ
# EDUCATION
# ರೂಢಿಯಾಗಿ ಶಿಕ್ಷಣ
# EDUCATION AS PRACTICE

(తెలుగు భాషాంతర)

( Telugu Version )

**(ಹೊಸ ಪಠ್ಯವಸ್ತು)**

**( New Syllabus )**

ದಿನಾಂಕ : 29. 06. 2015 ]
Date : 29. 06. 2015 ]

ಸಮಯ : ಮಧ್ಯಾಹ್ನ 2.00 ರಿಂದ 5.00 ರವರೆಗೆ ]
Time : 2.00 P.M. to 5.00 P.M. ]

[ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
[ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

**భాగము – I**

కింది వాటికి నాలుగు పర్యాయ జవాబులున్నాయి. అందు ఒక్కటి మాత్రమే సరియైనది. దానిని ఎన్నుకుని జవాబు పత్రంలో రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి. 10 × 1 = 10

1. పాఠశాలలో డబ్బు ఖర్చుకు సంబంధించి నిర్ణయం తీసుకోడానికి ప్రథమ పూర్వత ( Priority ) ఏమనగా
   (A) నిర్ణయించబడిన కాలమితిలో ఉన్నడబ్బును ఖర్చుచేయుట
   (B) విద్యయొక్క విలువలు మరియు దూరదృష్టి ఆధారంపై
   (C) SDMC వారి నిర్ణయం ప్రకారం ఖర్చుచేయుట
   (D) డిపార్టుమెంటువారి గెడ్ లైన్స్‌ను కచ్చితంగా అనుసరించుట

2. కింది ఏ సందర్భాలలో వనరులను పరిణామకారిగా ఉపయోగించుకున్నారని అవగాహన కల్గుతుంది
   (A) అభ్యసన పరిణామకారిగా ఉన్నపుడు
   (B) కేటాయించిన డబ్బు సంపూర్ణంగా వినియోగమయినపుడు
   (C) ఇచ్చిన వనరులను సమాజం మెచ్చుకున్నపుడు
   (D) వనరులన్నిటిని చక్కగా సంరక్షించినపుడు

3. 'లర్నింగ్ వితౌట్ బర్డన్' నివేదిక గురించి మాటలాడునది

(A) కొఠారి కమిషను రిపోర్ట్	(B) సైమన్ రిపోర్ట్

(C) ఉడ్స్ రిపోర్ట్	(D) యశ్‌పాల్ రిపోర్ట్

4. కింది వాటిలో ఏది భావోద్వేగాలకు సంబంధించినది అంశం

(A) రెసిలియన్స్	(B) సంజ్ఞలు

(C) సృజనాత్మకత	(D) కనబరచుట ( Presentation )

5. బోధన సంబంధిత విన్యాసంలో తర్కబద్ధ క్రమం ఏదనగా

(A) విషయ విశ్లేషణ, తంత్రాల ఎంపిక, వనరుల సమీకరణ, మూల్యాంకనం

(B) వనరుల సమీకరణ, తంత్రాల ఎంపిక, విషయ విశ్లేషణ, మూల్యాంకనం

(C) విషయ విశ్లేషణ, వనరుల సమీకరణ, తంత్రాల ఎంపిక, మూల్యాంకనం

(D) వనరుల సమీకరణ, విషయ విశ్లేషణ, తంత్రాల ఎంపిక, మూల్యాంకనం

6. అధ్యాపకులు ఇలావుండాలని సంక్లిష్ట అధ్యాపకత్వము ఆశిస్తుంది

(A) తరగతిలో సావధానంగా మెలగాలి

(B) తరగతిలో వ్యక్తిగత క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత నివ్వాలి

(C) తరగతిలో అతి వివేకులను ప్రోత్సహించాలి

(D) తరగతిలో బహురూప అభిప్రాయాలకు సూక్ష్మంగా ఉండాలి

7. NCF - 2005 కింది వాటిలో దేనిని శిఫారస్సు చేయలేదు

(A) ప్రశ్నించుట	(B) కంఠస్థం

(C) ప్రతిఫలనం ( Reflection )	(D) చర్చ

8. శిశు-కేంద్రిత ఉపాధ్యాయత్వం యొక్క అతి ప్రముఖమైన లక్షణం ఏవి ?

I. అనుభవ పూర్వక అభ్యసన

II. జ్ఞాన నిర్మాణం

III. సంక్లిష్ట కరికులమ్

IV. పుస్తకాభ్యసన ( Bookish learning )

(A) I, II మరియు III	(B) II మరియు III

(C) I మరియు II	(D) III మరియు IV

9. ప్రామాణికమైన అంచనా ఆధారపడియున్న అంశం

(A) విషయంలో సంబంధం	(B) మౌఖిక పరీక్ష

(C) రాత పరీక్షలు	(D) ప్రదర్శన ( Performance )

10. పాఠశాల కాల-పట్టిక తయారీ జవాబుదారులు

(A) సీనియర్ అధ్యాపకులు

(B) ప్రధానోపాధ్యాయుడు-సీనియర్ అధ్యాపకులు

(C) ప్రధానోపాధ్యాయుడు

(D) ప్రధానోపాధ్యాయుడు మరియు SDMC

## భాగము – II

కింది వాటిలో ఏవేని ఐదు ప్రశ్నలకు అర్ధపుటకు మించకుండ జవాబు రాయండి : 5 × 2 = 10

11. "పాఠశాల సంస్కృతి నిర్మాణాత్మక ఉపాధ్యాయత్వమునకు పునాది". విశ్లేషించండి.

12. గ్రహణాభివృద్ధిలో భాష యొక్క పాత్రను వివరించండి.

13. కోర్సు స్థాయిలో విద్యాసంబంధిత విన్యాసం యొక్క ఏవేని రెండు అంశాలను వివరించండి.

14. 'మెదడుకు మేత' ( Brainstorming ) మరియు 'పాత్రాభినయం' ( Role play ) తరువాత సమూహ చర్చలో విద్యార్థులను పాల్గొనునట్లు చేయుటకు అధ్యాపకుడు గుర్తుంచు కోవాల్సిన అంశాలేమిటి ?

15. సాంప్రదాయిక మరియు గణనకువచ్చిన ( Inclusive ), అభ్యసన-స్నేహి తరగతి వాతావరణం నడుమ ఏవేని రెండు తేడాలను ఉదాహరణలతో వివరించండి.

16. పాఠశాల విద్యార్థులలో పరిణామకారి సంవాహన నైపుణ్యాల అభివృద్ధి చాల ముఖ్యమైనది ఎందువల్ల ?

17. స్థితి కాగితం ( Position paper ) లో తెల్పినట్లు తరగతి వినిమయం యొక్క ఏవేని నాలుగు మార్గదర్శక సూత్రాలను పట్టీచేయండి.

18. పిల్లల శిక్షణాభివృద్ధికి పాఠశాల నిర్వహణ కమిటి యొక్క పాత్ర వివరించండి.

## భాగము – III

ప్రతి ప్రశ్నకు ఒక పర్యాయ ప్రశ్న ఇవ్వబడింది. వాటిలో ఏదేని ఒకదానికి మాత్రం ఒక పుటకు మించకుండ జవాబు రాయండి : 8 × 5 = 40

19. మీ ప్రశిక్షణార్థి దశ సమయంలో తరగతి అభ్యసన పరిణామకారిగా అగుటలో రిఫ్లెక్టివ్ జర్నల్ ఏ విధంగా తోడ్పడిందో ఉదాహరణలతో వివరించండి.

*లేదా*

అధ్యాపకులకు రాయుట ( Writing ) ఏవిధంగా ఒక ప్రతిఫలన పరికరంగా ఉపయోగపడిందో మీ బోధనాభ్యాస అనుభవంతో వివరించండి.

20. విద్యార్థులలో 'స్వయం-క్రమశిక్షణ' అనగానేమి ? మీ విద్యార్థులలో స్వయం-క్రమశిక్షణ పెంపొందించుటకు మీరు గైకొను చర్యలను ఏవేని నాలుగింటిని వివరించండి.

*లేదా*

పాఠశాల స్వతంత్రతకు అవసరమైనది ఏమిటి ? స్వతంత్ర పాఠశాల కావడానికి అనుసరించాల్సిన ఏవేని నాలుగు అలవాట్లను వివరించండి.

21. మీకిష్టమైన పాఠానికి అభ్యసన వనరులు ఎంపిక చేయునపుడు మీరు దృష్టిలోవుంచుకోవాల్సిన ఏవేని నాలుగు అంశాలను ఉదాహరణలతో వివరించండి.

*లేదా*

మానవ వనరు ఏవిధంగా ఒక అభ్యసన వనరు అని విశ్లేషించండి.

22. భావోద్వేగాలతో పొందిక అగు నైపుణ్యం అభివృద్ధిచేయుట ద్వారా ఎటువంటి సామర్థ్యాలను పెంపొందించవచ్చును ?

*లేదా*

సృజనాత్మక వ్యక్తి యొక్క ప్రత్యేక లక్షణాలేమిటి ? విద్యార్థులలో సృజనాత్మక ఆలోచన రేకెత్తించాల్సిన అవసరం ఏమిటి ?

23. విశేష పాండిత్యంగల అధ్యాపకుని ఏవేని ఐదు లక్షణాలు వివరించండి.

*లేదా*

సంక్లిష్ట ఉపాధ్యాయత్వము, సాంప్రదాయిక ఉపాధ్యాయ-కేంద్రిత ఉపాధ్యాయత్వమును విరోధించుటను దృష్టిలోవుంచుకుని తరగతిలో ఉపాధ్యాయుని పాత్రను చర్చించండి.

24. నిర్మాణాత్మక సిద్ధాంతంలో ఉపయోగించిన 5E మాదరి యొక్క దశల ప్రాముఖ్యతను ఉదాహరణలతో తెల్పండి.

*లేదా*

మీకిష్టమైన అంశం / పాఠంనకు 5E మాదిరిని అన్వయించుకుని ఒక లెసన్ ప్లాన్ తయారుచేయండి.

25. పాఠశాలను ఒక సంస్థగా తీర్చిదిద్దడులో ఇంటర్-లింకేజ్ మరియు భాగస్వామ్యాల పాత్రను వివరించండి.

*లేదా*

పాఠశాల నిర్వాహణ విధానపు ఈ క్రింది ప్రక్రియల ప్రాముఖ్యతను వివరించండి.

(i) ప్లానింగ్

(ii) ఆర్గనైసింగ్ మరియు ఫెసిలిటేటింగ్

26. మీరు ఎంచుకున్న అభ్యసన వనరుల సంక్లిష్ట మూల్యాంకనంనకు పరిగణింపబడుటలో కలిగియున్నటువంటి అంశాలకు చెక్ లిస్టు తయారుచేయండి.

*లేదా*

మీరు ఎంచుకున్న కృత్యాధారిత పాఠానికి వనరులను మీరెట్లు వర్గీకరించగలరు ? ఏవేని ఒక కృత్యం యొక్క ప్రాముఖ్యతను తెల్పండి.